పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

### మధ్యాహ్న భోజన పథకంలో

# మెనూ సక్రమంగా అమలు చేయాలి

### "సి" గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 28**



మధ్యాహ్న భోజన పథకంలో మెనూ అమలు సక్రమంగా ఉండాలని, మెనూ ప్రకారమే భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం పాడేరు మండలం అల్లివరం మండల ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొంత సమయం గడిపి వారిలో ఉత్సాహాన్ని రేకర్తించారు. ప్రతి ఒక్క విద్యార్థిని భుజం తట్టి బాగా చదవాలని ప్రోత్సహించారు. మధ్యాహ్నం భోజనం లో అమలు చేసిన మెనూని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆ పాఠశాలలో స్థానికంగా కుయి భాష మాట్లాడే వారు ఉన్నందున ఒక విద్యా వాలంటీర్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన బేస్ లైన్ ఎగ్జామ్



ఫలితాలను పరిశీలించిన కలెక్టర్ సి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక బోధన అందించాలని, వారిని కూడా మిగిలిన వారితో సమానంగా తీసుకురావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఆటపాటల రూపంలో, వస్తువుల రూపంలో విద్యాబోధన కావించాలని సూచించారు. కొందరు విద్యార్థుల చేతులపై స్కాబియా ఉండడాని గమనించి అందరు విద్యార్థుల చేతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలి సూచించారు. అవసరమైతే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి చికిత్స అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ వాటి తలుపులు సరిగ్గా లేకపోవడంతో వెంటనే రిపేర్ చేపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీడీవో సాయి నవీన్,ఎం.ఈ. ఓ సరస్వతి,పాఠశాల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని లేఅవుట్లలో గృహ నిర్మాణ పనులు జరగాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 28**

వచ్చే సోమవారం నుంచి జిల్లాలోని అన్ని లేఅవుట్లలో గృహ నిర్మాణ పనులు జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత గుత్తేదా రులు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతిపై గుత్తేదారు లు, డీ.ఈ.ఈ,ఈ.ఈ.లు,సహాయ ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించా రు. ముందుగా గుత్తేదారులు, అధికారుల వారీగా సాధించిన ప్రగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 100 రోజుల్లో 70 వేల గృహాలు పూర్తిచేసేలా ప్రణాళికలు రచించడం జరిగిందని అన్నారు. ఇందుకు ప్రతి వారం 10 వేల ఇళ్లు పూర్తికావాల్సి ఉండగా, ఆశించిన మేర పనులు జరగడం లేదన్నారు. జిల్లాలో ఇసుక కొరత లేదని, సిమెంట్ సమస్య కూడా తీరబోతుందని అన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అవుతున్నాయని కలెక్టర్ గుత్తేదారులకు వివరించారు. కావున గుత్తేదారులు ఇళ్ల నిర్మాణపు పనులు మరింత వేగవంతం చేయాలని, అందుకు తగిన విధంగా లేబర్ ను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రణాళికబద్దంగా గృహాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. వచ్చే సమావేశానికి జిల్లాలో ఘననీయంగా ప్రగతి కనిపించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్య నిర్వాహక ఇంజినీర్ జి.సత్యనారాయణ, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు సీతారామ్,కె.వి.సూర్యరావు,వి.రామకృష్ణ, సహాయక ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు దాడుల నుండి ఆదివాసీలను రక్షణ కల్పించండి

**గంజాయి సాగు నుండి దూరంగా ఉంటామన్న ప్రజలు.**

**జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టరు వారు స్పందించి రక్షణ కల్పించాలి.**

**ఆదివాసీ ప్రజా ప్రతినిధులు స్పందించాలి.**

**–లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, పంచాయతి ప్రజలు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు28**

ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయితీ కేంద్రంలో బుంగాపుట్టు, లక్ష్మీపురం పంచాయితీలకు చెందిన ముఖ్యమైన నాయకులతో సమావేశం నిర్వహించినట్టు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, ఎంపీటీసీ సాదురం తెలిపారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీ కొర్రా త్రినాథ్, వి.సాధురం మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం ఇదే మాదిరిగా దాడులు చేస్తే మండల కేంద్రంలో నిరసన తెలియజేయడం జరిగిందని, ఆ రోజు పోలిసు ఉన్నత అధికారులు ఇచ్చినా హామీ నిలబెట్టు కోలేదన్నారు. బయట నుండి ఎవరూ వచ్చిన స్థానిక ఎస్ఐ రవీంద్ర సమక్షంలో అర్ధ రాత్రి ఇంట్లో దూరి బలవంతంగా లాకెళ్ళి దాడులు చేస్తున్నారన్నారు. ఈ దాడి విషయం బయట పెడితే అక్రమ కేసులు పెట్టి జైల్లో తోస్తామని బయపెడుతున్నారని, ముఖ్యంగా మీడియకి, ప్రజా ప్రతినిధులకి చెప్పితే





అంతు చూస్తామని పోలీసు బాషాతో కాదు, గుండాల బాషాతో దుర్భ శలడి బెదిరిస్తున్నారన్నారు. రక్షణగా ఉండవలసిన పోలిసులు దాడులు చేస్తుంటే ప్రజలకి రక్షణ కల్పించేది ఎవరని, ఇప్పటికైనా దాడులు విర మించాలన్నారు. అకారణంగా ఆది వాసిలను దాడులు చేస్తే జిల్లా స్థా యిలో ఉద్యమం చేయక తప్పదని, అందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి స్పందించి పోల్లీసుల దాడి నుండి రక్షణ కల్పించాలని, త్వరలోనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి వ్రాతపూ ర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు ఎస్.సోద, త్రినాథ్, హరి, గ్రామస్థులు ధనుజ్రయ్, నిరీక్రిష్ణ, సుబ్బారావు, గురుమూర్తి, ప్రసాద్, సీతారామ్, రెండు పంచాయితీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మురుమూల గిరి గ్రామాలకు సౌకర్యాల కల్పనకే "పిఎంజన్ మన్" సభలు



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 28**

దశాబ్దాల నుంచి అభివృద్ధికి నోచుకోని మారుమూల గిరిజన గ్రామాలల్లో కనీస సౌకర్యాలు కల్పించుటకు కేంద్ర ప్రభుత్వం ముమ్మరంగా తగిన ప్రతిపాదన లు సిద్ధం చేయుటకే "పిఎం జన్ మన్" గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు బుదారాళ్ల పంచాయతీ కార్యదర్శి అన్నారు. కొయ్యూరు మండలం భూదారాళ్ల పంచాయతీ శివారు ఆదివాసీ గ్రామమైన బి. కొత్తవీధి లో బుధవారం సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో గ్రామం లో చేపట్టే రోడ్లు, తాగునీరు విద్యుత్, ఇంటింటికి కుళాయిలు, వైద్య విద్యా తదితర సౌకర్యాల కోసం గ్రామస్తులు నుంచి అభిప్రాయం సేకరించి ప్రతిపాదన చేస్తున్నట్టు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. అలాగే బి. సింగవరం తదితర గిరిజన గ్రామాల్లో ఆదివాసీలకు అవసరమైన అభివృద్ధి పనులను తీర్మానం చేస్తూ ఈ గ్రామ సభలు నిర్వహించినట్టు సెక్రటరీ తెలిపారు. ఈ సమావేశం లో వార్డు నెంబర్ సంజీవ్, ఆయా గ్రామాల గిరిజన పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పాఠశాలకు చుట్టపు చూపుగా వెళ్తున్నా ఉపాధ్యాయులు

## విద్యాబుద్ధులు చెప్పకుండా మైదాన ప్రాంతంలో మఖం వేసి వాలంటీర్లతో పాఠశాలను నడిపిస్తున్న వైనం

## రంగబయాలు, వనుగుమ్మ పంచాయతీలలో గల పలు పాఠశాలలో కొనసాగుతున్న ఈ నిర్వాకం







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 28.**

ముంచంగిపుట్టు మండలంలోని అత్యంత మారుమూల రంగాబయలు పంచాయతీ పరిధిలోని వలజంగి, మట్టిగూడ, వనుగుమ్మ పంచాయతీ తర్లగూడ పాఠశాలలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రైవేట్ వ్యక్తులను వాలంటీర్ గా నియమించి నెలకు 5000 రూపాయలు చెల్లిస్తూ పాఠశాలను నడిపిస్తున్నారు. వారానికి ఒకసారి పాఠశాలకు చుట్టపు చూపుల వెళ్లి దర్శనమిచ్చి మరల తిరుగు ప్రయాణం అవుతున్నారు. దీంతో ఆ పాఠశాలలలో గిరిజన పేద విద్యార్థులకు విద్యా అందరిని ద్రాక్షగా మిగులుతుంది. గురువారం ముంచంగిపుట్టు మండల పాత్రికేయులు పర్యటించక పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. వివరాల ప్రకారం గిరిజన విద్యార్థులకు విద్యా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ఇందులోని భాగంగానే గత వైసిపి ప్రభుత్వం మైదానా ప్రాంతాలకు చెందిన 1998 బ్యాచ్ కి చెందిన ఉపాధ్యాయ నియామకల్లో వలజంగి చంపాపుట్టు, మట్టిగూడ, జోడిగూడ, తర్లగూడ, పాఠశాలలో ఉపాధ్యాయులు నియమిస్తే సదరు ఉపాధ్యాయులు పాఠశాలలకు చుట్టపు చూపుల వచ్చి కొంతమంది నిరుద్యోగులను నెలకు 5000 రూపాయలు చొప్పున నెలకు మీకు చెల్లిస్తామని మేము పాఠశాలలకు రాలేమని మీరే పాఠశాలలకు వెళ్లి విద్యా బోధన చేయాలని చెప్పటంతోనే గిరిజన నిరుద్యోగులు ఇదే అదునుగా చేసుకొని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ అవతారం ఎత్తుతున్నారు. దీంతో గిరిజన పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగానే మారి, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పకుండానే మైదాన ప్రాంతంలో మఖం వేసి వారు నియమించుకున్న వాలంటీర్ ద్వారానే విద్యను నేర్పిస్తున్న వైన్యం మండలంలో దర్శనమిస్తుంది. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ సమయంలో వచ్చి కనిపించి ఒకటి రెండు రోజులు పాఠశాలల్లో ఉంటూ మళ్లీ మైదాన ప్రాంతాలకు ఉడయిస్తున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 భారత జాతీయ పతాకాన్ని ఎగరవేయవలసిన ఉపాధ్యాయులు విధులకు దుమ్మ కొట్టడంతో ఆ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏమిటో కూడా తెలియని పరిస్థితి పేద గిరిజన విద్యార్థులకు నెలకొందని పలువురు విమర్శిస్తున్నారు. వలజంగి ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలు సమత మరో ప్రైవేట్ వ్యక్తిని వాలంటీరుగా నియమించి 5000 రూపాయలు నెలకు చెల్లిస్తూ పాఠశాలను కొనసాగిస్తున్నారు. మట్టి గూడ ఎంపీపి పాఠశాల ఉపాధ్యాయురాలు బి. నాగమణి సైతం ఒక వ్యక్తిని వాలంటీర్ గా ఏర్పాటు చేసి ముందస్తుగానే ఎటువంటి తేదీలు లేకుండా సంతకం పెట్టి రిజిస్టర్ లోపల సెలవు దరఖాస్తు భద్రపరిచి విధులకు డుమ్మా కొడుతున్నారు. అలాగే జోడిగుమ్మ పాఠశాల ఉపాధ్యాయురాలు జి మరియ రాణి సైతం వాలంటీర్ ను ఏర్పాటు చేసి పాఠశాలను కొనసాగిస్తూ విధులకు గైహాజరతున్నారు. చంపాపుట్టు పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉండగా ఒక ఉపాధ్యాయురాలు సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయురాలు పాఠశాలకు నిత్యం విధులకు రాకుండా గైరహాజరవుతున్నారు.

దీంతో బాషా వాలంటీర్లు కొంతమంది ఉపాధ్యాయురాలు వారు నియమించుకున్న వాలంటరీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు 20 మంది పైబడే బడులకు హాజరవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గతంలో కన్నా ఆసరడ జంక్షన్ నుండి జోడిగుమ్మ వరకు చక్కటి తారు రోడ్డు కూడా గత ప్రభుత్వాలయంలో నిర్మించారు. అయినప్పటికీ ఉపాధ్యాయులు బడులకు వెళ్లకపోవడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తిని వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, దీనిపై త్వరలో విచారణ చేపడతామని, డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై ఉన్నత అధికారుల సైతం తెలియజేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.

# రాజ్మా సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ సచివాలయ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ, స్థానిక ఎంపీటీసీ సప్పగడ్డ ఆనంద్ ఆధ్వర్యంలో 90 శాతం సబ్సిడీ ద్వారా అందించే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గతంలో మాదిరిగా వ్యవసాయానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, రైతులు తమ కుటుంబ ఆర్థిక స్తోమత పెంచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో రాజ్మా విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజ్మా విత్తనాలు భూమిలో వేసిన తర్వాత ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. దళారుల మాయమాటలు నమ్మి విత్తనాలను దళారులకు విక్రయించవద్దు అని పేర్కొన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ రవీంద్ర మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకోవడం వలన పంట నష్టం సంభవిస్తే ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరే అవకాశం ఉందని కావున రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని రైతులు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ యంత్ర సామాగ్రి, సబ్సిడీపై సరఫరా చేయటానికి సిద్ధంగా ఉందని, ఈ విషయంపై కూడా రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ కావాల్సిన యంత్ర పరికరాలు సబ్సిడీపై తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్, నాయకులు వీరోజీ త్రిమూర్తులు, తిమోతి, శ్రీరాములు,లంబసింగి రమేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల వైస్ ఎంపీపీ, సంకాడ పంచాయతీ ఎంపీటీసీ లోతదేవుడు కుటుంబాన్ని పాడేరు మాజీ ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైస్ ఎంపీపీ స్వగ్రామమైన వసువాడ వెళ్లి పరామర్శించారు. వైస్ ఎంపీపీ లోత దేవుని యొక్క తండ్రి గత కొద్ది రోజుల క్రితం మరణించిన కారణంగా వైస్ ఎంపీపీ కుటుంబాన్ని ఓదార్చుట నిమిత్తం జిల్లా వైసీపీ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి బుధవారం వసువాడ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, చింతపల్లి జడ్పిటిసి బాలయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, వైసీపీ సీనియర్ నాయకులు వనపల రాజేష్, సత్తిబాబు, గంగరాజు, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో







**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ, మరియు రింతాడ సచివాలయం పరిధిలోనున్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీకే విధి మండలానికి సంబంధించి 16 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు గాను 14 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ షెడ్లలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వర్మీ కంపోస్ట్ వంటి ఎరువులను తయారు చేయటం జరుగుతుందని, అలాగే పొడి చెత్త కూడా సేకరించి ఎరువులుగా వాడటానికి ఉపయోగించాలని తెలిపారు. సంకాడ ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రంలో సుమారు పది టన్నుల వర్మీ కంపోస్ట్ ఉంది అని, అలాగే సంకాడ,రింతాడ ఎస్ డబ్ల్యూ పిసిలలో పొడి చెత్త కూడా అందుబాటులో ఉందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డి డి వో సెక్రెటరీ అరుణ్ కుమార్, ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా డల్లాపల్లి అభివృద్ధికి చర్యలు

### హోంస్టేలు, అడ్వెంచర్ గేములు ఏర్పాటుకు పరిశీలన

### పర్యాటకుల ఆకర్షణకు రహదారి వెడల్పు పనులు –జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 28**

డల్లాపల్లి పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి సందర్శకులకు మౌలిక సదుపాయాలూ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం అమ్మవారి పాదాల నుండి డల్లాపల్లి వరకు 5.50 కిలోమీటర్ల మేర జరుగుతున్న రహదారి విస్తరణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతమున్న 3.75 మీటర్ల వెడల్పు ఉన్న రహదారి పర్యాటకులకు అనుకూలంగా లేనందున, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రెండు వైపులా మరో 3.75 మీటర్ల వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టినట్లు తెలిపారు. ఈ రహదారి మరో నెల రోజులలో పూర్తి కావచ్చుని, తద్వారా పెరిగే పర్యాటకులకు అనుకూలంగా డల్లాపల్లిలో ఐదారు హోంస్టేలు నిర్మించడానికి ముందుకు వస్తే సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రెక్కింగ్, పారా గ్లైడింగ్ లాంటి అడ్వెంచర్ గేములు ఏర్పాటుకు ముందుకు వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. వంజంగి పర్యాటక కేంద్రంలో అమలు చేస్తున్న విధంగా ఇక్కడ కూడా శాఖా పరంగా ఒక అధికారితో పాటు గిరిజనులు ఒక బృందంగా ఏర్పడి పర్యాటకాన్ని అభివృద్ధి దిశలో నడిపించాలని కోరారు. పర్యాటకులు చేయదగ్గవి, చేయకూడనివి అంశాలపై అవగాహన కల్పించి ప్లాస్టిక్ నిషేదిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. నవంబర్, డిసెంబర్ నెలలలో పర్యాటకుల సందర్శన ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ సమయానికి రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంతాడిపల్లి నుండి బూరుగు చట్ట, సప్పిపుట్టు నుండి నారింగాపాడు వరకు సుమారు 9.50 కిలో మీటర్ల రహదారిని బిటి రహదారిగా మారుస్తూ చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. రూ.6.40 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన 3.75 మీటర్ల వెడల్పు గల ఈ రహదారి వల్ల అల్లి వరం, రనంబడి, సప్పిపుట్టు, బూరుగుచట్ట, వంతాడిపల్లి మొదలగు పివిటిజి గ్రామాలలోని 1200 మంది జనాభాకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారి అంచులలో మట్టి వేయకపోవదాన్ని గుర్తించిన కలెక్టర్ వెంటనే వాటిని సరి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఆ రహదారిలో పలు ప్రాంతాలలో ఆగి రహదారికి వాడుతున్న మెటీరియల్, నాణ్యత, వినియోగిస్తున్న పిక్క సైజులను పరిశీలించి వివరాలు రాబట్టారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ సాయి నవీన్, పంచాయతీరాజ్ ఇఇ కొండయ్య పడాల్, ఇంజినీరింగ్ సహాయకులు రాజా తదితరులు పాల్గొన్నారు.

# కంతారం "పిహెచ్ సి" కి బెడ్స్ సౌకర్యం

## పిఓ అభిషేక్ చొరవతోనే అందుబాటులోకి బెడ్స్ సిద్ధం





**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 28:**

మండలంలోని కంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 8 బెడ్స్ సౌకర్యం అందుబాటులో కి వచ్చాయి. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ ప్రత్యేక చొరవతో ఎట్టికేలకు ఇక్కడ రోగుల వసతి సౌకర్యం కష్టాలు తొలగనున్నట్టు పి హెచ్ సి వైద్యధికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. కొయ్యూరు మండల పరిధిలో ఉన్న కంతారం పి హెచ్ సి పరిస్థితి పై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఇటీవల ఈనెల24న సందర్శించగా ఇక్కడ కు అనారోగ్యం తో బాధపడే రోగాలకు బెడ్స్ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి పై స్థానికులు తెలియజేసారు. దింతో తక్షణమే బెడ్స్ అవసరాన్ని గుర్తించిన పి ఓ అభిషేక్ మూడు రోజులు గడవముందే కంతారం పి హెచ్ సి కి ప్రత్యేక చొరవ తీసుకుని 8బెడ్స్ సిద్ధం చేయించినట్టు వైద్యాధికారిణి భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం నుంచి ప్రజలకు వీటిని అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుంచి బెడ్స్ లేక పి హెచ్ సి కి వచ్చిన దీర్ఘకాల వ్యాదిగ్రాస్తులు పడే తీవ్ర ఇబ్బందిపై స్పందించి బెడ్స్ కల్పించిన పి ఓ అభిషేక్ కు ఆయా ప్రాంత ప్రజలు, సర్పంచ్ జంపా కన్నయమ్మ, వైస్ సర్పంచ్ వనం బాబు తో పాటు ఆయా ప్రాంతంలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## అల్లూరి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎస్. ప్రసన్నకుమార్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

### రంగాబయలు, వనుగుమ్మ పంచాయతీలో పలు పాఠశాలలో మధ్యహ్నభోజన మెనూ, రికార్డులను తనిఖీలు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 28.**

ముంచంగిపుట్టు మండలంలో గల రంగబయలు పంచాయితీ పరిధిలోని వలజంగి, చంపాపుట్టు, రంగబయలు, మట్టిగూడ, కొసొంపుట్టు, జోడిగుమ్మ, వనుగుమ్మ పంచాయితీ పరిధిలోని తర్లగూడ పాఠశాల్లోబుధవారం అల్లూరి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సోనియా ప్రసన్నకుమార్ తనిఖీలు ఆకస్మిక చేపట్టారు. మధ్యాహ్న భోజన మెనూ, రికార్డులను పరిశీలించారు. పాఠశాలల్లో మధ్యాహ్న బోజన మెనూ అమలు, అందుతున్న తీరుపై విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. తొలుత వలజంగి ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేయగా మధ్యాహ్నం రెండు గంటలైన విద్యార్థులకు భోజనం వడ్డించకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 12:30 గంటలకు అందించాల్సిన భోజనం మధ్యాహ్నం రెండు గంటలైనప్పటికీ చిన్నారులకు భోజనం అందించకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సోనియా ప్రసన్నకుమార్ విలేకరులతో మాట్లాడుతూ గిరిజన చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో కోట్లాది రూపాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. దీంట్లో భాగంగా పాఠశాలలు తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో వలజంగి ఎంపిపి స్కూల్లో సమయానికి విద్యార్థులకు భోజనం అందించలేదని తెలిపారు. 12గంటలకు అందించాల్సిన భోజనం 2గంటలకు వడ్డించారని తెలిపారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సక్రమంగా వెళ్ళకపోవడమే భోజనం సక్రమంగా అందటం లేదని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మంచినీటి ట్యాంక్ పనులను ప్రారంభించిన సర్పంచ్ వనపల కాసులమ్మ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ ఈ కొడిసింగి గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా సుమారు 22 లక్షల రూపాయల అంచనా వేయంతో ఏర్పాటు చేస్తున్న మంచినీటి పథకం పనులను స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయటం జరుగుతుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనపల కాసులమ్మ, వార్డు సభ్యురాలు ఝాన్సీ, వైసీపీ సీనియర్ నాయకులు వనపల రాజేష్, జోగిరాజు, ఆనంద్, నడిపి పడాల్, గంగరాజు. కూటమి నాయకులు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గంగవరం గ్రామంలో పీఎం జాన్ మాన్ పథకంపై అవగాహన సదస్సు

### సర్పంచ్ నడిగట్ల రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో పెద్ద గంగవరం గ్రామం వద్ద స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న ఆధ్వర్యంలో పీఎం జన్ మాన్ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పివిటిజి గిరిజన తెగల అభివృద్ధి కోసం పీఎం జన్ మాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా పివిటిజి గిరిజనులను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పీఎం జన్ మాన్ పథకం ద్వారా గ్రామంలో అందరికీ గృహాలు ఏర్పాటు చేయటం, డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి సదుపాయం పాఠశాల విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు ఈ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందని దిన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడి రామన్న, వార్డు సభ్యులు పాంగి పుల్లయ్య, సచివాలయం సెక్రటరీ నాయుడు,ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్డిఏ కూటమి నాయకుల సమక్షంలో రాజ్మా విత్తనాల పంపిణీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ సచివాలయం 2 పరిధిలోని ప్రజలకు స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో 90 శాతం సబ్సిడీ ద్వారా అందించే రాజ్మా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే రాజ్మా విత్తనాలను సబ్సిడీ ద్వారా పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల మాటలు నమ్మి విత్తనాలను దళారులకు విక్రయించవద్దు అని తెలిపారు. అలాగే ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, వార్డు సభ్యులు సాగిన జోగి పడాల్,గెమ్మెలి ఫాల్స్. ఎన్డీఏ కూటమి నాయకులు మొట్టడం శరబన్న దొర,సేగ్గే సంజీవరావు, వడేలు పాండురాజు. వైసీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాస్ట్ ఫర్నిష్ హెచ్ ఓ డి గా

# అజయ్ కుమార్ రెడ్డి



**గాజువాక పెన్ పవర్, ఆగస్ట్ 28**

స్టీల్ వై ఎస్ ఆర్ టి యూ సి.ఆధ్వర్యంలో నూతనంగా బ్లాస్ట్ ఫర్నిచ్ పరడిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా నియమితులు అయినా బొమ్మ అజయ్ కుమార్ రెడ్డి జి ఎం ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా అజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం, ఉక్కు ఉద్యోగులు,కాంటాక్ట్ కార్మికులు అందరు కలసికట్టుగా పని చేస్తినే కర్మాగారం అభివృద్ధి చెందుతుంది అన్నారు.యూనియన్ అధ్యక్షుడు గొందేశీ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ , అజయ్ కుమార్ రెడ్డి మేనేజ్మెంట్ ట్రైనీ గా చేరిన దగ్గర నుండి విధి నిర్వహణ లో ఇచ్చిన ప్రతీ భాధ్యతలు కష్ట పడి.నిస్వార్ధంగా కర్మాగారానికి అనేక విధాలుగా సేవలను అందించినందుకు గుర్తించి డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా పదోన్నతి పొందడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతీ కార్మికుడు కష్టపడి పని చేస్తేనే ఎప్పటికైనా తగిన గుర్తింపు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ,మార్దుపూడి పరదేశి, అండిబోయన అప్పారావు పిట్టా రెడ్డి,,గెద్దాడ అప్పలరాజు,బోరా శశిభూషన్ రావు,వేంపాడ వర ప్రసాద్ రెడ్డి,నల్ల శ్రీనివాస్,ఎస్ మురళి నందకిషోర్ ,తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం :పల్లా






**గాజువాక పెన్ పవర్ ఆగస్ట్ 28**

రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖలోపర్యటిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పాత గాజువాక టీడీపీ కార్యాలయం ఆవరణలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మంత్రి హోదాలో తొలిసారిగా విశాఖకు వస్తున్న లోకేష్ కు అఖండ స్వాగతం పలికేందుకు క్యాడర్ అంతా తరలి రావాలని పిలుపునిచ్చారు.వ్యవస్థల పట్ల పూర్తి అవగాహన ఉన్న లోకేష్ ఆయనకు కేటాయించిన శాఖలకు మరింత గౌరవం,గుర్తింపు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ పరిధిలోని ఆయా సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్,బొడ్డు నరసింహ పాత్రుడు,మొల్లి ముత్యాల నాయుడు,రాజాన రామారావు,పులి రమణారెడ్డి,పప్పు శంకర్,పాల్తేటి పెంటారావు,గొర్లె వెంకునాయుడు,శివప్రసాద్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కళ్యాణ మండపం పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**విశాఖ సిటి,పెన్ పవర్, ఆగస్టు 28**

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం వన్ టౌన్లోని శ్రీ వాసవీ కళ్యాణ మండపం పునర్నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన మహోత్సవంలో పాల్గొన్న విశాఖ ఎం.పీ భరత్. ఈ కార్యక్రమంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ , మల్లిక్, పైడా కృష్ణ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.వన్ టౌన్తో వైశ్య సామాజిక వర్గానికి ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, దేవాలయాలు, విద్యా సంస్థలు వంటి అవసరమైన సామాజిక మౌలిక సదుపా యాలను ఏర్పాటు చేయడంలో వారి దూర దృష్టి ఎంతో గొప్పది అని ఈ సందర్భంగా ఎం.పీ తెలిపారు.సభ్యులు బాల్య విద్య దృష్టి పెట్టా లని, వారి సంస్థ అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా భరత్ కోరారు.





# ఏ.యు.కి పూర్వ వైభవం

**మంత్రి నారా లోకేష్ దృష్టి సారిస్తే -ఏ.యు మాజీ విసి ప్రసాద్ రెడ్డి అరాచకాలు అన్ని ఇన్ని కావు**

**వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఎందుకు ఏయూ లో ఎందుకు తొలగించరు?**

**విశాఖలో వైసిపి నేతల పరిపాలనా రాజధాని అవుతుందనే ఉద్దేశ్యంతో ఇన్సైడ్ ట్రేడింగ్- వై.వి.సుబ్బారెడ్డి, వి.విజయసాయి రెడ్డి నేతృత్వంలో భూ అక్రమాలు**

**శారదా పీఠానికి ఇచ్చిన 10 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలి -తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్**



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 28**

వైసీపీ హయాం పరిపాలనా రాజధాని అవుతుం దనే ఉద్దేశ్యంతో ఇన్సైడ్ ట్రేడింగ్ పేరుతో ఇష్టా నుసారంగా భూములను కొట్టేసారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఇదే విషయమై ఆయన భీమిలిలో ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ,ముఖ్యంగా భీమిలి ప్రాంతంలో వైసిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జిగా పనిచేసిన వి.విజయ సాయి రెడ్డి, వైసిపి ప్రస్తుత ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వై.వీ.సుబ్బారెడ్డి నేతృత్వంలో వైసిపి నాయకు లు యదేచ్చగా భూదందాలకు పాల్పడ్డారన్నా రు. ఎంత దారుణంగా భూములను కొట్టేసారం టే.ఉదాహరణకు పది రూపాయలు విలువ చేసే భూములను కేవలం మూడు రూపాయలకే లాక్కున్నారన్నారు. విశాఖ పరిపాలనా రాజధాని అవుతుందనే ఉద్దేశ్యంతో ఇన్సైడ్ ట్రేడింగ్ కు పాల్పడ్డారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఈ పరిస్థితులలో మంత్రి నారా లోకేష్ స్పందించి భీమిలి ప్రాంతంలో ఒక సభ ఏర్పాటు చేస్తే.. వైసిపీ ఆరాచకాలకు గురైన అనేకమంది బాధితులు ముందుకు వస్తారన్నారు. తద్వారా భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం జరగడంతో పాటు నిందితులకు చట్టపరమైన శిక్షలు పడతాయన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలి, శారదా పీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. శారదా పీఠానికి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. అలాంటి పీఠానికి అధిపతినని చెప్పుకునే కాషాయ రంగు పులుముకున్న వైసీపీ భజనపరుడు స్వరూపానంద సరస్వతి అని రామ్ పేర్కొన్నారు. అతని స్వామి భక్తికి మోకరిల్లిన గత వైసీపీ సర్కార్.. భీమిలి ప్రాంతంలో 10 ఎకరాల భూమిని ధారా దత్తం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తక్షణమే శారదా పీఠానికి కేటాయిం చిన భూమిని వెనక్కి తీసుకోవాలన్నారు. ఏయూ మాజీ విసి అరాచకాలు అన్ని ఇన్ని కావు,ఆంధ్ర విశ్వ విద్యాలయం మాజీ విసి ప్రసాద్ రెడ్డి హయంలో తీసుకున్న అన్ని నిర్ణయాలపై సమీక్ష జరపాలని, ప్రసాద్ రెడ్డి హయాంలో తగిన అర్హతలు లేకుండా బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్లను సస్పెండ్ చేయాలన్నారు. అదే విధంగా ప్రసాద్ రెడ్డి హయాంలో ప్రదానం చేసిన పీహెచ్డీల పైన కూడా విచారణకు మంత్రి లోకేష్ ఆదేశించి.. మాజీ వీసీ ప్రసాదరెడ్డిని అరెస్ట్ చేయించాలి బి.వి.రామ్ డిమాండ్ చేశారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఎందుకు తొలగించరు?. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ.. ఆంధ్ర విశ్వవిద్యాల యంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఇప్పటివరకు ఎందుకు తొలగించలేదని రామ్ ప్రశ్నించారు. అసలు ఏ హోదాతో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఏయు లో ఏర్పాటు చేశారన్నారు.సర్ కట్టమంచి రామలింగా రెడ్డి (సి ఆర్ రెడ్డి) ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపక వైస్ ఛాన్సర్ గా పనిచేశారని, ఆ తరువాత భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ ఉపకులపతిగా వ్యవహరించార న్నారు. మరోవైపు భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఆర్బిఐ మాజీ గవర్నర్ డి.సుబ్బారావు, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు లాంటి ప్రముఖులు అందరూ ఆంధ్ర విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశారన్నారు. ఎందరో గొప్ప వ్యక్తులు నడయా డిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సహేతుకం కాదన్నారు. ఏది ఏమైనప్పటికీ విశాఖలో ఇప్పటికీ కొనసాగు తున్న వైసిపి అరాచకాలపై నారా లోకేష్ దృష్టి సారించాలని బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ,విశాఖ తీరం నుంచి భీమిలి తీరం వరకు వేలాది ఎకరాలు దురాక్రమ ణకు గురయ్యా యన్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ యువ నేత, మంత్రి లోకేష్ పై అందరికీ భారీ అంచనాలు ఉన్నాయని.. ఆయ న కచ్చితంగా అక్రమాకులపై చర్యలు తీసుకునే విధంగా చట్టపరంగా ముందుకు వెళతారన్నా రు.విలేకరులు సమావేశంలో మారోజు సంజీవ్ కుమార్, డాక్టర్ పప్పూర్ నికుంజ్, కందుల సుందర్ రావు, వై.శ్రీనివాసరావు, ఆర్.రమణ, పీ.ఎం.సత్య రావు, ఎం.సంజీవరావు, జి.పోలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి ట్రీట్ మెంట్ ప్లాంట్ ను

# పరిశీలించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 28. :**

ప్రజలకు అందించవలసిన తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కణితి, మేఘాద్రిగడ్డ రిజర్వాయర్, నరవ వద్ద గోదావరి వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ కమిషనర్ మాట్లాడుతూ జి.వి.ఎం.సి నిత్యం ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, నిత్యం నీటి శుద్ధి ప్లాంట్ లలో నీటి నాణ్యత పరీక్షలు జరిపిన తరువాత తాగునీరును ప్రజలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ముందుగా కమిషనర్ కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెనాల్ ను సందర్శిం చారు. ఏలేరు జలాశయం నుండి కణితి రిజర్వాయర్ ద్వారా రోజూ 115 ఎంజిడిల నీరు విడుదలకాగా, అందులో స్టీల్ ప్లాంటుకు 48 ఎంజిడి, జీవీఎంసీ కు 50, ఎన్.టి.పి.సి కు 07, ఏపీఐసీసీ కు 08, ఆర్.డబ్ల్యు.ఎస్ – గంగవరం పోర్టుకు 02 ఎంజిడి ల నీటిని రోజూ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏలేరు కాలువ నుండి వచ్చే నీరు పంట పొలాలకు నీటి చౌర్యం జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాల ని, పంట పోలాలో రైతులతో సానుకూల దృక్పధంతో చర్చలు జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కణితి కెనాల్ లో ఎప్పటికప్పుడు కలుపు మొక్కలను తొలగిస్తూ నిరంతరం నిఘాను పటిష్టం చేయాలన్నారు.


అనంతరం నరవ వద్ద 33 ఎం.జి.డి. గోదావరి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సందర్శించి ఫిల్టర్ బెడ్ లు, హేలమ్ మిక్సింగ్, నీటి శుద్ధి పనితీ . రును స్వయంగా పరిశీలించారు. అక్కడ నీటి శుద్ధి తనిఖీ ల్యాబ్ లో ముడి నీరు (రా వాటర్) ను తనిఖీ చేయగా 45 ఎన్ టి యు (నెఫ్లో టర్బిడిటీ యూనిట్) నమోదును, శుద్ధి నీటిని తనిఖీ చేయగా 114 టీ.డీ.ఎస్ (టోటల్ డిసాల్వ్డ్ సాలిడ్) నమోదు కాగా 7.25 పీహెచ్ (అసిడిటీ మరియు అల్కాలినిటీ) నమోదును గమనించిన కమీషనర్ నీటి శుద్ధి తనిఖీలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు అందించ వలసిన త్రాగు నీరును నిత్యం నీటి శుద్ధి తనిఖీలు నిర్వహించి పంపింగు స్టేషన్ల ద్వారా సంతృప్తికరమైన నీటిని సరఫరా చేసే చర్యలు, నీటి కలుషితం వలన ప్రజలు అనారో గ్యానికి, సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్ రవి ని ఆదేశించారు.తదుపరి మేగాద్రిగడ్డ రిజర్వా యర్ ను పరిశీలించి, కూలంకుశ చర్చలు కొరకు ఇరిగేషన్ అధికారులతో సమా వేశం ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, ఏడుకొండలు, విస్కో సలహాదారుడు జగన్ మోహానరావు, సహాయక ఇంజినీరు అపారావు, స్టీల్ ప్లాంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే క్విజ్ పోటీల్లో డిగ్రీ విద్యార్థలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి -జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి(పెన్ పవర్) ఆగష్టు 28**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆన్ లైన్ లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా మన జిల్లాలో కూడా డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఒక కళాశాల నుండి ఎంతమంది విద్యార్థులైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఏ కళాశాల నుండైనా విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ముందుగా కళాశాల పేరు నందు రిజిస్టర్ కాబడినది, లేనిది చూసుకోవాలని, లేని యెడల రిజిస్టర్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఒక టీమ్ గా ఏర్పడి క్విజ్ పోటీలలో రిజిస్టర్ చేసుకోవాలని, టీమ్ నందు కనీసం ఇద్దరు విద్యార్థులు ఉండేలా చూసుకోవాలన్నారు. స్టేట్ రౌండ్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, రెండవ బహుమతి 1,50,000, మూడవ బహుమతి లక్ష, జోనల్ రౌండ్ లో మొదటి బహుమతి ఐదు లక్షలు, రెండవ బహుమతి నాలుగు లక్షలు, మూడవ బహుమతి మూడు లక్షలు, నేషనల్ ఫైనల్ రౌండ్ లో మొదటి బహుమతి పది లక్షలు, రెండవ బహుమతి ఎనిమిది లక్షలు, మూడవ బహుమతి ఆరు లక్షలు రిజర్వ్




బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఇవ్వనున్నట్లు తెలిపారు.అనకాపల్లి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లను సెప్టెంబర్ 17వ తేదీ లోపు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుమును చెల్లించిన అవసరం లేదని పూర్తి ఉచితమని తెలుపుతూ, ఈ అవకాశాన్ని డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

## అబాకస్ వేదిక్ మ్యాథ్స్ లో మా ట్రైన్ యువర్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు బహుమతులు



**అనకాపల్లి (పెన్ పవర్ )ఆగస్టు 28**

ఐసిఎంఏఎస్ వారు నిర్వహించిన అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ ఇంటర్నేషనల్ కాంపిటీషన్లో మా ట్రైన్ యువర్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు బహుమతులు సాధించారు. బొండాడ సునీత ఆధ్వర్యంలో 26 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా 5 మంది విద్యార్థులు ప్రథమ బహుమతులు, 19 మంది విద్యార్థులు ద్వితీయ బహుమతులు, ఇద్దరు విద్యార్థులు తృతీయ బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కేవలం 10 నిమిషములలో 70 లెక్కలు పూర్తిచేసి బహుమతులను గెలుపొందారు. మా ట్రైన్ యువర్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ స్థాపించి 17 సంవత్సరములు పూర్తయింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ ఇంటర్నేషనల్ కాంపిటీషన్ లో విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ బహుమతులు పొందిన సందర్భంలో వారందరికీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభముగా.. స్వామివారి నిత్య కల్యాణం

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 28**

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు.నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.





# మూలకణం దాతలు ముందుకు రావాలి భరత్ పిలుపు


## దేశంలో స్టెమ్‌సెల్ దాతల సంఖ్యపెరగాలి -విశాఖ ఎమ్.పి.భరత్ విజ్ఞప్తి





**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 28 :**
బ్లడ్ కేన్సర్, రక్త హీనత వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న వారికి కొత్త జీవితం ఇవ్వడానికి, ప్రాణ దాతలుగా మారడానికి ఆరోగ్యకరమైన వ్యక్తులు స్టెమ్‌సెల్ (మూలక ణం) దాతలుగా ముందుకు రావాలని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్.భరత్ పిలుపునిచ్చా రు. దేశంలో స్టెమ్‌సెల్ దాతల వివరాలను నమో దు చేసే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ "ధాత్రి బ్లడ్ స్టెమ్‌సెల్ డోనర్స్ రిజిస్ట్రి" గీతం ఇనిస్టిట్యూ ట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌స ర్) లో బుధవారం 28 న ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుని ప్రాణం పోసే అరుదైన అవకాశం వదులుకోవద్దని ఆయన కోరారు. స్టెమ్‌సెల్ అవసరం ఉన్న వారి సంఖ్య కంటే దాతల సంఖ్య దేశంలో అతి తక్కువగా ఉండటం విచారకరమన్నారు. గీతం విద్యార్థులు స్వచ్ఛం ధంగా ముందుకు వచ్చి దాతలు గా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ధాత్రి సంస్థ ద్వారా స్టెమ్ సెల్ దాతగా మారుతూ తన వివరాలను నమోదు చేయించుకున్నారు. న్యూఢిల్లీకి చెందిన అర్పిత్ జైన్ అనే యువకడికి బ్లడ్ స్టెమ్‌సెల్ దానం చేసి ప్రాణాలు నిలిపిన విశాఖ యువకుడు గణపతిరావును అభినందించి జ్ఞాపికను అందజేశారు.ధాత్రి సంస్థ దక్షిణ భారత విభాగం అధిపతి అభయ్ శ్యామ్ జాన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 33 మిలియన్ల మంది స్టెమ్ సెల్ దాతలు ఉండగా దేశంలో కేవలం 6 లక్షల మంది దాతలు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. 2007 సంవత్సరంలో ప్రారంభమైన తమ సంస్థలో ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల నుంచి 5.6 లక్షల మంది, విశాఖ నుంచి 500 వందల మంది స్టెమ్‌సెల్ దాతలుగా పేర్లు నమోదుచేయించుకున్నారని తెలిపారు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు ఎవరైన దాతలుగా మారవచ్చునని వెల్లడిరచారు. విశాఖకు చెందిన ప్రముఖ జాతీయ క్రికెట్ క్రీడాకారుడు కె.ఎస్. భరత్ ధాత్రి సంస్థ సేవా భావాన్ని కొనియాడా రు. సంస్థ దాతలలో ఒకడిగా ఉంటానని ముం దుకు వచ్చారు. ఈ కార్యక్రమం లో ధాత్రి సపోర్టర్ తనిష్క్ జ్యువలరీ షోరూం వైజాగ్ హెడ్ రాణా,ధాత్రి ఏపీ అండ్ తెలంగాణ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ చావా,జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశే ఖరన్, జిమ్‌సర్ డిన్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈవో శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో..
## సింహగిరిపై అత్యంత వైభవముగా ఉట్ల ఉత్సవం

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 28**
శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ కృష్ణ జయంతి, శ్రీ వైష్ణవ కృష్ణ జన్మాష్టమి పర్వదినమును పురస్కరించుకొని, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాసచార్యులు, అలంకారి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందంచే సింహగిరిపై అత్యంత వైభవముగా ఉట్ల ఉత్సవం వేణుగోపాల అలంకరణలో జరిగింది. రాజగోపురం ఎదురుగా గలప్రాంగణము నందు ప్రతి సంవత్సరం వలె యాదవ వంశమునకు చెందిన భక్తునిచే ఉట్టిని కొడుతూ ప్రధానాచార్యులు అలంకారి సీతారామాచార్యులు ఉట్టిని లాగుతూ సాంప్రదాయ బద్ధముగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి వేణుగోపాల ఆకారంలో ఉన్న స్వామిని తిరువీధి జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్, ఇంచార్జ్ ఏఈఓ పాలూరి నరసింహారావు, ఆలయ పర్యవేక్షణ అధికారి రమణ, పిఆర్ఓ నాయుడు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..
## ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రాము




**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 28**
శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో బుధవారం సాయంకాలం గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రాము ఐఏఎస్ శ్రీ వరాహాలక్ష్మీనృసింహ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనంద కుమార్, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆ లింగనం చేయించి, బేడా మండపం ప్రదక్షణ కావించిన తర్వాత స్వామివారి దర్శనం, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ ఈవో ఎస్ శ్రీనివాసమూర్తి, ఏఈఓ ఎన్ ఆనందకుమార్ స్వామివారి ప్రసాదము, చిత్రపటాన్ని అందించారు.

## కొయ్యూరు "గురుకుల పాఠశాల"
## పూర్వ విద్యార్థుల "ఆత్మీయ సమ్మేళనం"

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు28**
ఈనాటి ఈ బంధం, ఆనాటి దేనంటూ.. ఆ రోజుల్లోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించి, వారితో గల తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ కొయ్యూరు గురుకుల పాఠశాల 1994-95, 1997-98 విద్యా సంవత్సరాల పూర్వ విద్యార్థులు ఉద్వేగానికి గురయ్యారు. బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన వారు, అప్పటి ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్స్ ను ప్రత్యేకంగా రప్పించి, అప్పట్లో వారిచ్చిన విద్యాబుద్ధుల వల్ల జీవితంలో అధిరోహించిన పదవులను ఉద్యోగాలను ఒకరికి ఒకరు వివరించుకుంటూ మధుర క్షణాలను గడిపారు. ఆనాటి ఆ ఉపాధ్యాయులు తమకు అందించిన విద్య, క్రమశిక్షణల వల్లే తమలో చాలామంది ఉన్నత ఉద్యోగాలను కూడా పొందారని అభిప్రాయపడుతూ, ఉపాధ్యాయులైన పలువురుని దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అటు పై పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ విందు స్వీకరించారు.



## విశాఖ క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో..శ్రావణ లక్ష్మి - 2024 కార్యక్రమం




**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 28**
విశాఖపట్నం హోటల్ మంత్రిస్ లో క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణ లక్ష్మి - 2024 కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావణ లక్ష్మి 2024 కార్యక్రమంలో పాల్గొన్న యువతులు, మహిళలు తెలుగునాట తెలుగుతనం ఉట్టిపడేలా ప్రదర్శించి, సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ చీరకట్టుతో ర్యాంప్‌వాక్ అధరహో అనిపించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు అతిథ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రమణికుమారి మాట్లాడుతూ విశాఖ నగరం కళలకు పుట్టినిల్లని అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని, కళాశాల విద్యార్థులు, మహిళలు భారతీయ సంప్రదాయాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ ఆర్గనైజర్ ఉషారాణి, రామ సత్యనారాయణ, విజయ్ స్వాతి, సంగీత, స్వర్ణలత, మాధురి, నక్షత్ర, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# నేడు జాతీయ స్థాయి ఆర్థిక సదస్సు

## సర్కులర్ ఎకానమీ - పాలసీ టు ఇంప్లిమెం టేషన్ పేరుతో వర్క్ షాప్
## నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 28**
విశాఖపట్టణం వేదికగా గురువారం (29న) సర్కులర్ ఎకానమీ - పాలసీ టు ఇంప్లిమెంటేషన్ పేరుతో జాతీయ స్థాయి వర్క్ షాప్ జరుగుతుం దని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సెమినార్ లో వివిధ రంగాల నిపుణులు, సంస్థల ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సుమారు 150 మంది భాగస్వా మ్యం అవుతారని వెల్లడించారు. సదస్సు స్థానిక నోవాటెల్ హోటల్ లోఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుందని తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ - క్లైమేట్ చేంజ్ అదనపు కార్యదర్శి నరేష్ పాల్ గాంగ్వార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి(పర్యావరణం, అటవీ, సైన్స్ టెక్నాలజీ) అనంత రాము తదితరుల అధ్యక్షతన సదస్సు కొనసాగుతుందని వివరించారు.కావున ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, జాగురూతక వహించాలని బుధవారం ఉదయం స్థానిక నోవాటెల్ వి-ఫంక్షన్ హాలులో జేసీ కె. మయూర్ అశోక్ తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సెమినార్ నిర్వహణ, ఇతర కార్యకలాపాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన సెమినార్ కావున అందరూ అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు, వివిధ రంగాల నిపుణులకు సంప్రదాయ బద్ధంగా ఆహ్వానం తెలపాలన్నారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్నఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (పర్యావ రణం, అటవీ, సైన్స్ - టెక్నాలజీ) అనంత రాము అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## క్రీడా పోటీలను ప్రారంభించిన..
## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహ



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్ట్ 28**
నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఈ నెల 29వ తారీకు డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలను పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు తనయుడు మరియు తెలుగుదేశం పార్టీ యువనేత మౌర్యాసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణకు సహకరించండి

## స్థానికులతో సమావేశమైన భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 28**
భీమిలిలో ప్రధాన రోడ్ల విస్తరణకు ప్రజలందరూ సహకరించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. భీమిలిలోని వర్తకులు, ఇళ్ల యజమానులతో టి.డి.పి. కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశమయ్యారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, రోడ్ల విస్తరణ వల్ల భీమిలి త్వరితగతిన అభివృద్ధి చెందుతుం దన్నారు. విస్తరణ వల్ల తాత్కాలికం గా ఇబ్బంది పడినా భవిష్యత్ లో విస్తృత ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. గంట స్థంభం ప్రధాన రోడ్, లక్ష్మి నరసింహ ఆలయం రోడ్, బీచ్ రోడ్ ల విస్తరణ అత్యావశ్యకమని ఉద్ఘాటించారు. ఈ మూడు రోడ్ల ప్రస్తుత వెడల్పు, ఎన్ని నిర్మాణా లు ఎంత మేరకు కొట్టేయాల్సి వస్తుంది తదితర వివరాలను వారం రోజుల్లో సిద్ధం చేయాలని జి.వి.ఎం.సి. అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే వారికి ప్రత్యామ్నాయాల గురించి చర్చించారు. బాధితులకు అందాల్సిన నష్ట పరిహారంపై పూర్తి భరోసా వచ్చాకే విస్తరణ పనులు మొదలు పెడతామని తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, చిక్కాల విజయ్ బాబు, కె. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..
## ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ డి.ఎం. తకర్ ఐఎఎస్



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 28**

శ్రీ వరాహా లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం బుధవారం సాయంకాలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ మరియు జిపిసిబి మెంబర్ సెక్రెటరీ డీఎం. తకర్ ఐఎఎస్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనంద కుమార్, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనం, బేడా మండపం ప్రదక్షణ, స్వామివారి దర్శనం, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో ఎస్ శ్రీనివాసమూర్తి, ఏఈఓ ఎన్ ఆనందకుమార్ స్వామివారి ప్రసాదము, చిత్రపటాన్ని అందించారు.

## బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణ రావు పిలుపు



**చింతపల్లి ఆగస్టు 28 పెన్ పవర్**

చింతపల్లి మండలంలో బీజేపీ మండల బాడి సమావేశం నిర్వహించి కేంద్ర రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు 18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరు బీజేపీ పార్టీ యొక్క సభ్యత్వ పొందవచ్చు మొదట ప్రాథమిక సభ్యత్వం,క్రియాశీలక సభ్యత్వం ఆన్లైన్ ఆఫ్ లైన్ లో సభ్యత్వం పొందవచ్చు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళుతూ 45 రోజు లు సభ్యత్వ నమోదు కార్యక్రమం 17 పంచాయితీలు 77 పోలింగ్ బూత్ లలో పార్టీ సభ్యత్వం సురుగ్గా చేయించాలని పార్టీ కార్యకర్తలకు వివరిచడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు బీజేపీ పాడేరు అసెంబ్లీ కో కన్వీనర్ జైతి ప్రభాకర్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదుళ్ళ శ్రీనివాస్ మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ,బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శులు సాగిన నరేంద్ర ప్రసాద్,మర్రి సాంబశివరావు,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వంటరీ చిన్నారావు,మండల కార్యదర్శి మాతే లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులు ఇండిగా శివ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి పొటుకురి వరుణ్ రాజ్ యువ మో ర్చా జిల్లా కార్యదర్శి పొటుకూరు శ్రీను బీజేపీ సీనియర్ నాయకుడు పాడి సోమలింగం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఎంపీడీవో సమీక్ష

### రోజువారి కూలీ 300 వచ్చేలా చూడాలి
### సకాలంలో కూలి డబ్బులు జమ అయ్యేలా చూడాలి





**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 28 :**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ అప్పలరాజు, హార్టికల్చర్ సూపర్వైజర్ చల్లంగి రాంప్రసాద్ లతో కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హార్టికల్చర్ ద్వారా ఇచ్చిన మొక్కలను 100% రైతులు నాటేలా చర్యలు చేపట్టాలని, అలాగే హార్టికల్చర్ కి చేపట్టిన పనులకు సకాలంలో వేతన దారులకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మెయిన్ దేస్ లో అన్ని పనులలో లబ్ధిదారులు కల్పించాలని తెలిపారు. ఏరియా ఆఫీసర్స్ యాప్ ద్వారా పనులు నిర్వహించాలని, సకాలంలో పేమెంట్లు లబ్ధిదారులకు ఇవ్వాలని ఎంపీడీవో తెలిపారు. పనుల విషయంలో, అలాగే పేమెంట్ ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అప్పలరాజు, హార్టికల్చర్ సూపర్వైజర్ రాంప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్.. బొమ్మిడి రమణ దంపతుల
# వివాహ వార్షికోత్సవ వేడుకలు









**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 28**

జీవీఎంసీ 90వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బొమ్మిడి రమణ, కనకమహాలక్ష్మి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు వార్డు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మిడి రమణ దంపతులకు టిడిపి సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు తమ హృదపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాజుపాలెం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు, సుసర్ల కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, టిడిపి విశాఖ జిల్లా పార్లమెంటు కార్యదర్శి గొట్టిపాటి సురేష్ , శ్రీ కాంత్, ఉమామహేశ్వరరావు, ఎలమంచిలి కిషోర్, సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, కరుణించి జ్యోతి, గాడు వెంకటలక్ష్మి, గుమ్మడి రాధా, దాలిపోయిన గోపి, బలిరెడ్డి నాగేశ్వరరావు, బొమ్మిడి రాజు, పోతల సతీష్, దాలిబోయిన రమేష్, లత, ఉప్పిలి దుర్గ, మదనబి, వార్డు ఆర్ పిలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లగరువు ఎంపీపీ పాఠశాలను ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంతడా పల్లి పంచాయతీ కోట్లగరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపీపీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్,పాడేరు ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవాన్ని చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మొక్కలు నాటి విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన భవన నిర్మాణంతో విద్యార్థుల్లో చదువు పట్ల మరింత ఉత్సాహం పెంచుతుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నతనం నుండి కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లితండ్రుల ఆశయాలు నెరవేర్చి భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న పాఠశాలల సమస్యలను గురించి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు కార్యక్రమాల ద్వారా చాలావరకు కొత్త స్కూలు భవనాలు మరియు మరమ్మత్తులు చేసి పాఠశాలలను సుందరి కరంగా తీర్చిదిద్ది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉందని అన్నారు. అలాగే కొన్ని మార్పుల గ్రామాలలో పాఠశాలలు పాతబడిపోయి అధ్వానంగా తయారయ్యాయని వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాదెల రవణమ్మ, ఎంపీపీ సోనారి రత్నాకుమారి, వైసిపి మండల అధ్యక్షుడు సిదరీ రాంబాబు, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సరస్వతి దేవి, చల్లంగి విశ్వప్రసాద్, ఎంపీడీవో కే సాయి నవీన్, సర్పంచులు దూసురు సన్యాసిరావు, సీనియర్ నాయకులు శరభ సూర్యనారాయణ,మినుముల కన్నపాత్రుడు,పాంగి నాగరాజు,ఎస్ దశ మూర్తి, లకే రామసత్యవతి, ఊర్వసి రాణి, ఎం సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గత 9 సం.లుగా "తిష్ట" వేసిన ఇంజనీరింగ్ అధికారి...!

### తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు ధ్వజం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు28**

మండలంలో తొమ్మిది సంవత్సరాలుగా ఒకే వ్యక్తి ఇంజనీరింగ్ అధికారిగా కొనసాగుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి, ఐ టీడీపీ మండల ఇన్చార్జ్ కురుజు శ్రీనుబాబు కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... మాత్య సంస్థ నీటిపారుదల శాఖలో ఏఈ గా పనిచేస్తున్నటువంటి రామకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు కూడా వైసీపీ అధికారంలో ఉంటుండగా చోడవరం నుంచి డిప్యూటేషన్ పై వచ్చి,మాత్య సంస్థలో మంజూరు అయినటువంటి పనులను ఒక్క పని కూడా మొదలు పెట్టలేదని ఆరోపించారు. ఉదాహరణకు చీడిపాలెం పంచాయితీ, ఐటిడిఏ కాలనీలో లో ఉపాధి పథకంలో చెక్ డ్యామ్ , మొదలు పెట్టకుండా ఉండడం వల్ల రైతు లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇలాంటి ఏఈ ట్రైబల్ వెల్ఫేర్, పిఆర్ లో రూ.కొట్లాది ఉపాధిహామీ పనులను మండలేతర బినామీ కాంట్రాక్టులను, భాగస్వాములను ప్రోత్సహించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మూడు శాఖలుకు సంబంధించి ముగ్గురు ఏఈలు ఉండవలసి ఉండగా ఒక్కరే పనిచెయ్యడం పైగా తొమ్మిది సంవత్సరాలు గా ఒకే చోట పనిచేయడం ఏమిటని శ్రీనుబాబు ప్రశ్నించారు. ఈ సమస్యని స్పీకర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి దృష్టి కి, ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్టు తెలిపారు.

## గిరిజనుల సాంప్రదాయ "జోడల పండగను" ఆచరించి గిరిజన సంప్రదాయం కాపాడాలి!

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 28**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామంలో జరిగిన సంప్రదాయ జోడల పండగ సందర్భంగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు గ్రామ శంకు దేవుడు గంగ పూజారాలు పుజ చేసిన బియ్యపు గింజలు (సెంచ బియ్యం)తో వారి పొలంలో మంగ,కాశిమి,జంతారెంగి, శిడ్డి కొమ్మ వేసి పూజ చేసి పాడి పంటలు పుష్కలంగా పండలని ప్రార్థించడం జరిగింది.గిరిజన సంప్రదాయ జోడల పండగ సందర్భంగా గిరిజనుల అందరునుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ గిరిజనూలు ఈ యొక్క సంప్రదాయని గిరిజనూలు పాటించి మన గిరిజన సంస్కృతి,సంప్రదాయని కపడాని కొరదమైనది.మన గిరిజన సంస్కృతి, సంప్రదాయ ఆచరించరక పోతే గిరిజన జాతికే ప్రమాద అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,పాడేరు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర బొంజుబాబు,యువ మోర్చ నాయకులు జయ ప్రకేశ్ నారాయణ,పండు,చిన్న రాయుడు,సాయి మరియు నాయకులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ బలోపేతంకు కృషి చేస్తా కొండారెడ్డి అనిల్

## రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన కొండారెడ్డి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 28**

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కొండారెడ్డి అనిల్ అన్నారు. బుధవారం బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో ఆయన బిజెపి జెండా పార్టీ కండవా కప్పుకొని పార్టీలో చేరారు. కొండారెడ్డి అనిల్ ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీలో ప్రధాన కార్యదర్శిగా, మాజీ కేంద్రమంత్రి,వైసిపి ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లుకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

వైసీపీ పార్టీలో మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి కి మంచి స్నేహితుడిగా ఉంటూ పార్టీలో పనిచేసిన ఆయన నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదగా బిజెపి పార్టీ కండువా కప్పించుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు ప్రపంచ దేశాలలో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని బిజెపి పార్టీలో చేరానన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో నమోదు చేపించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తనను పార్టీలో రాష్ట్ర అధ్యక్షురాలు చేతుల మీదుగా చేరే విధంగా అవకాశం కల్పించిన జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.

## చందోలు అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 28**

ఈరోజు స్థానిక ఎమ్మెల్యే స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మాజీ రైల్వే బోర్డు నెంబర్ ఎస్ ఎం నియోజ్ చందోలు గ్రామంలో ఎస్టి కాలనీ నందు అగ్ని ప్రమాద బాధ్యతలకు ఆర్థిక సాయం బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కస్టర్ ఇంచార్జి మోదుగుల శంకర్ రెడ్డి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దిలీప్ రాజేష పటాన్ బాపట్ల నియోజకవర్గ తెలుగు యువతీ ప్రధాన కార్యదర్శి కల కుట్టి కిషోర్ రెడ్డి ఆరిఫ్ మస్తాన్ బిగ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి వసతి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 28:**

కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామంలో చందోలు గ్రామానికి చెందిన షేక్ కాజా ఏర్పాటు చేసిన మంచినీటి వసతి కేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు నక్కల వెంకటస్వామి చీరాల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వీరయ్య తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం ఎస్సైకు సత్కారం

**వేటపాలెం , పెన్ పవర్ , ఆగస్టు 28**

వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లను వెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన అధ్యక్షుడు పొగడదండ సుబ్బారావు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జనసేన మండల అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు, కొత్తనాగు, పిచ్చుక భార్గవ్, పోగడదండ నరసింహారావు,సురగాని భార్గవ్, యడం ప్రవీణ్ ఉన్నారు.



# వికలాంగులు ఐకమత్యంతో పోరాడాలి

## వి హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు గుమ్మరాజయ్య



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 28**

వికలాంగులు తమ హక్కులసాధన కోసం,సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో నిరంతరం పోరాటం కొనసాగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య పిలుపు నిచ్చారు. బుధవారం పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురు డివైడర్ మీద జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగులు తమ హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే పరిష్కారం అవుతాయని వికలాంగులందరూ ఐకమత్యం తో పోరాడాలని పిలుపు నిచ్చారు.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటైన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పడి, 17సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు 18 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణ మాదిగ నాయకత్వంలో తాము చేసిన పోరాటానికి కూటమి ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6వేలు సాధించుకున్నా మన్నారు. 2016 వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. వికలాంగులకు ప్రభుత్వం బంజారు భూములు, పక్కా గృహాలు, అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. కార్యక్రమం లో నియోజకవర్గ కార్యదర్శి కే. కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు కొత్తపల్లి. కిషోర్ నాయకులు ఆవుల శ్రీను, నాసర్ వలి, నాగయ్య, హుస్సేన్, కురంగి శ్రీను, డి. హుస్సేన్, మస్తాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి వికలాంగులకు పంచడం జరిగింది.

# క్లిన్ ఆంధ్ర... గ్రీన్ ఆంధ్ర" పోస్టర్లను ఆవిష్కరించిన జనసేన పార్టీ

## నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 28**

ఈ సందర్భంగానామన వెంకట శివనారాయణ మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికుడు, ప్రకృతి సంరక్షకుడు జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా తరతరాలకు ప్రకృతి ఫలాలను అందించే దేశీయ మొక్కలను నాటుదాం, భావితరాలకు స్వచ్ఛమైన పకృతిని అందిద్దాం సెప్టెంబర్ 2 న అధ్యక్షులు వారి జన్మదిన వేడుక సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కాన్సెప్ట్ తో బాపట్ల నియోజకవర్గంలో పర్యావరణ పరిశుభ్రత మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలిఅడవుల్ని చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్ లో ఆక్సిజన్ సిలిండర్ భుజాన పెట్టుకొని తిరగాల్సివస్తుంది ఉసిరితులసి రావినేరేడువే పచింత లాంటి దేశవాళీ మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చి నాటాలి. యువతవిద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది లేదు. గ్రీన్ హీరోలుగా యువత మారాలిప్రకృతి పరిరక్షణలోనూ పరిసరాల పరిశుభ్రతలోనూ ప్రజలు భాగస్వామ్యం కావాలి. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, ఆరమల్ల సుజిత్, నంగనం సుబ్బరాజు, దాసరి వినోద్ కృష్ణ, కొక్కిరాల రాజేంద్ర, గంట నాగమల్లేశ్వరరావు, షేక్ మున్నా, షేక్ బాషా, వెంకటరత్నం, శ్యాం కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రజల మన్ననలే తృప్తినిస్తాయి

## -ఎంఈఓ దేవరాజ్



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 28:**

ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో తన పరిధిలోని విధులను క్రమం తప్పకుండా నిర్వర్తించే ప్రతి ఉద్యోగికి సమాజంలో గౌరవప్రదమైన మర్యాదలు తనంతట అవే వరిస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని దాసరి సత్యానందం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న కొడాలి లక్ష్మీకాంతరావు ఉద్యోగ విరమణ గా వించారు.ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,విశ్రాంత ఉపాధ్యాయుని బంధువులు,కొడాలి లక్ష్మీకాంతరావు-కనక లక్ష్మి దంపతులను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తరగతి గదిలో ఎప్పుడూ నవ్వుతూ,నవ్విస్తూ విద్యార్థులతో మమేకమై వారికి విద్యా బుద్ధులు నేర్పటం లక్ష్మీ కాంతారావు కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మృదుస్వభావి, స్నేహశీలి,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన లక్ష్మీకాంతరావు తోటి ఉపాధ్యాయులతో సత్సంబంధాలు కలిగి కలుపుగోలుతనంగా ఉండటం ఆయన నైజ మన్నారు.ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరి అని,లక్ష్మీ కాంతారావు తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆయురారోగ్యాలతో సుఖమయ జీవనం గడపాలని ఆయన కోరారు.అద్దేపల్లి- భట్టిప్రోలు పద్మశాలి బహుత్తమ సేవా సంఘం అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు మాట్లాడుతూ 38 సంవత్సరాలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన లక్ష్మీకాంతారావు కోవిడ్ సమయంలో విద్యార్థులకు,విద్యార్థి తల్లిదండ్రులకు తన వ్యక్తిగతంగా ఎంతగానో ఆదుకున్నారన్నారు.తన శేషజీవితాన్ని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి ఇతోధికం గా సేవలు అందిస్తారని, మున్ముందు అందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, పలువురు గ్రామ ప్రజలు,బంధువులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీకాంతారావుల దంపతులను సత్కరించారు.

## పొదిలి సి ఐ ను కలసిన గునుపూడి భాస్కర్



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 28**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సి ఐ వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు అలాగే సీఐ వెంకటేశ్వర్లు కు భాస్కర్ తమ శుభాకాంక్షలు తెలియజేశారు సి ఐ వెంకటేశ్వర్లు ను కలసిన వారిలో భాస్కర్ తో పాటు మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఒగ్గు వెంకటరామయ్య తదితరులు ఉన్నారు

## పొదిలి పోలీసు అధికారులను కలసిన బాలికల ఉన్నత పాఠశాల సిబ్బంది






**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 28**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమనలను బుధవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ వేమనను కలసిన వారిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి ఎస్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ వీరిశెట్టి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ టి మత్తయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుంధతి, కోటి తదితరులు ఉన్నారు

## బీసీల అభ్యున్నతికి సహకరించాలి : కేశన



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 2 8:**

బీసీ కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా శంకరరావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి, పథకాల అమలుపై నిష్పక్ష పాతంగా కార్యకలాపాలను కొనసాగించాలని కోరారు. బీసీల నిధులను బీసీల అభ్యున్నతికే కేటాయించాలని కోరారు. పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, నాయకులు కేశన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 28**

కర్లపాలెం మండలం బుద్దాం గ్రామం లో కృష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలు ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

### ఉద్యానవన శాఖ అధికారిని శ్వేత





**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 28:**

బెస్ట్ వారి పేట మండలంలోనీ 19 గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు తమ సాగుచేసిన ఉద్యానవన పంటలకు ఇక నమోదు చేయించుకోవాలని బేస్తవారిపేట ఉద్యానవన శాఖ అధికారిని డి శ్వేత తెలిపారు. బుధవారం మండలంలోని ఓందుట్ల గ్రామములో రైతులు సాగు చేసినటువంటి బత్తాయి, టమోట, మామిడి పంటలను శ్వేతపరిశీలించారు. రైతులు గ్రామాల్లో రైతు సేవ కేంద్రంకు వెళ్ళి గ్రామ వ్యవసాయ / ఉద్యాన సహాయకులను కలిసి పొలం పాసుబుక్ఆధార్ కార్డు జిరాక్స్, కౌలు రైతు కార్డు ఉన్నట్లయితే దానిని జెరాక్స్ఇవ్వవలని కోరారు. ఈ పంట సమోదు చేయించుకోవడం వలన, పొద్దు నష్టం జరిగినప్పుడు ప్రభుత్వము నుండి లభించే పంటనష్టపరిహారం, పంట కోనుగోలు పొందదానికి అవకాశం లభిస్తుందన్నారు.రైతులకు ఉద్యానశాఖలో అమల్లో ఉన్న రాయితీ వివరాలు తెలియజేయడం జరిగింది.కూరగాయలు మరియు పండ్ల తోటలలో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడానికి మల్చింగ్ 3 హెక్టారుకు రూ. 6000/- ఒక్క రైతుకు రెండు హెక్టార్లు వరకు రాయితీ అందజేయడం జరుగుతుందన్నారు.పైర్లు ఎండిపోకుండా లైన్స్ సేవింగ్ తడులు ఇచ్చుటకు నీటి కుంటలు నిర్మించుకోవచ్చు,రైతులకు వ్యక్తిగత నీటి కుంటలు ఏర్పాటుపై 50 రాయితీ రూ. 75,000/- ఇవ్వబడును 20ˇ20 3 రైతు గ్రూపులకు కమ్యూనిటీ నీటి కుంటలు, 150 ˇ 100%ని%3 మీ సైజు లోరాయితీతో రూ.2 లక్షలకు మించకుండా ఇవ్వబడును.తోటవద్ద సేకరణ మరియు నిల్వకు అనుకూలంగా ప్యాకింగుకు ఇతర పనులు సులువుగా చేసుకొనుటకు ఖర్చులో 50% రాయితి, గరిష్ట పరిమితి రూ.2 లక్షలు యూనిట్ గా ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూసలపాడు వి ఏ ఏ నవీన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థిని ఎంపిక



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 28**

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు కందుకూరు శ్రీ చైతన్య విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు.ఈ నెల 31 నుండి వచ్చేనెల 01 వరకు ఖేలో ఇండియా టోర్నమెంట్, తిరుపతిలో రెండు రోజులు జరిగే కార్యక్రమములో కోటారెడ్డి నగర్, కందుకూరు శ్రీ చైతన్య టెక్నో స్కూలు లో 8వ తరగతి చదువుచున్న కె.అస్మిత హర్షల్ అనే విద్యార్థిని ఎంపిక అయినది. ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో వైస్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ సలామ్, కోచ్ అఖిల్ ఆధ్వరంలో అస్మిత హర్షల్ అనే విద్యార్థిని తిరుపతి లో జరిగే రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా టోర్నమెంట్లో పాల్గొనబోతున్న విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్ , అనిల్ కుమార్ , కోఆర్డినేటర్ శ్రీనివాసులు , అకడమిక్ డీన్ బ్రహ్మయ్య , విద్యార్థిని తల్లితండ్రులు, సురేష్ నాయుడు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయిన విద్యార్థిని అభినందించారు.

## 5 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### పోలీసు స్టేషన్‌కు తరలింపు




**లింగసముద్రం పెన్ పవర్, ఆగస్టు 28**

బుధవారం రాత్రి 9-00 గంటల సమయంలో గుడ్లూరు సీఐ ఎం. మంగారావుకు రాబడిన సమాచారం మేరకు లింగసముద్రం మండలం, వి ఆర్ కోట మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అయిదు ఇసుక ట్రాక్టర్లను గుడ్లూరు సిఐ మంగా రావు పర్యవేక్షణలో లింగసముద్రం ఎస్సై ఎం బాజీ బాబు తన సిబ్బంది సహకారంతో వి ఆర్ కోట గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని సదరు అయిదు ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం 5 ట్రాక్టర్లను లింగసముద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు.

## కావలి డిఎస్పి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో కలిసి అవగాహన కార్యక్రమం

### యువత చెడు నడతను విడిచి మంచి మార్గంలో జీవించాలి





**కావలి పెన్ పవర్ ఆగస్టు 28**

కావలి పట్టణంలో ముసునూరు గ్రామంలో బుధవారం ముసునూరు గ్రామ ప్రజలకు వివిధ కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. అలాగే రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రాజేశ్వరరావు మాట్లాడుతూ, యువతి యువకులు చెడు మార్గంలో జీవించకుండా చెడు అలవాట్లకు లోనవ్వకుండా మంచి ప్రవర్తన కలిగి సమాజంలో జీవించాలని, అలాగే చెడు అలవాట్లకు గురికాకుండా ఒకరి మీద ఒకరు పగలు పెంచుకొని చివరికి వారి జీవితాలు కటకటాలు పాలు కాకుండా సమాజంలోమంచి ప్రవర్తన కలిగి వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని అలాగే యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని యువత మంచి మీద దృష్టి పెట్టి మంచి కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్ద బొట్లగుంట శ్రీహరి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు















**వలేటివారిపాలెం పెన్ పవర్, ఆగస్టు 28**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 50 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. అధునాతన వైద్య పరీక్షల కోసం నిర్మించబోయే నూతన భవనానికి బుధవారం ఉదయం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైసా ఖర్చు లేకుండా ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని, అందుకోసమే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2014 -19 సంవత్సరాల మధ్య టిడిపి ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వందల కోట్ల రూపాయలను చంద్రబాబు విడుదల చేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. నూతన భవన నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. అంతకుముందు ఇంటూరి నాగేశ్వరరావు ఆసుపత్రిని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, కందుకూరు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ కన్వీనర్ వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వేముల గోపాల్ రావు, ఆసుపత్రి వైద్యులు శ్రీనివాసులు, మణిదీపిక, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు వలేటి ఆంజనేయులు, వలేటి నరసింహం, కాకుమాని హర్ష ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉలవపాడు ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలసిన మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు



**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 28**

మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వీరేపల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ నన్నం పోతురాజు తదితరులు బుధవారం ఉలవపాడు ఎస్.ఐ కె.అంకమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. వివరాల లోనికి వెళితే ఉలవపాడు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ కె.అంకమ్మ ను ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నన్నం పోతురాజు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ భాషా, చాగొల్లు పార్టీ నాయకులు లేళ్ళపల్లి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా వారు నూతన ఎస్.ఐ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఎస్.ఐ తో కొంచెం సమయం ముచ్చటించి, పలు మండల సమస్యలను ఎస్.ఐ దృష్టికి తీసుకువెళ్లి చర్చించారు.

## పోలేరమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న పెంట్యాల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 28**

నాదెండ్ల మండలం గున్నావారిపాలెం గ్రామంలో బుధవారం పోలేరమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట అత్యంత వైభవంగా, కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంట్యాల బాలాజి ముఖ్య అతిధిగా హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇతోధికంగా సహాయం అందించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు కార్యక్రమంలో బాలాజితో పాటు జనసేన పార్టీ యువనాయకులు బండికట్ల రాజగోపాల్ (జేడీఆర్) నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య నాదెండ్ల మండల ఉప అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజక వర్గానికి హైడ్రా చట్టాన్ని తేవాలి- ఎస్. మల్లి



**కావలి పెన్ పవర్ ఆగస్టు 28**

చెరువుల ఆక్రములను తొలగించి హైదరాబాద్ తరహాలో హైడ్రా చట్టాన్ని తేవాలని బుధవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఎస్. మల్లి మాట్లాడుతూ, కావలి డివిజన్లో ఒక పద్ధతి ప్రకారం చెరువు భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు దారాలు రక్తం చేస్తున్నారని భూస్వాములు చెరువులను భూములను ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు కోవూరుపల్లిలో విచారించగా 5 ఎకరాల భూమి రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమణలు చేసినట్లు విచారణలో తేలింది అని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల పై గ్రామస్తులు ఫిర్యాదు చేయగా రెండు ఎకరాలు మాత్రమే ఆ క్రమంలో గురైనట్లు తెలిపారు. కలెక్టర్ ను సంప్రదించుగా మూడు ఎకరాలు చూపించారు. ఈ విధంగా ప్రతి చెరువు భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారి దగ్గరకు వెళ్లి వారి పనులు పూర్తి చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే పాపిరెడ్డి చెరువులో 19 20 సర్వే నెంబర్లు చెరువు భూములు 130 ఎకరాలు కాగా ప్రస్తుతం 30 ఎకరాలు మాత్రమే ఉందని మిగతా 100 ఎకరాలు అన్యాక్రాంతమైందని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ను వ్యాపారస్తులు మంచి చేసుకొని ఇల్లు కట్టుకొని ఉన్నారని తెలిపారు. అలాగే మందాడి చెరువు చుట్టూ వ్యాపారాలు చేస్తూ చెరువు కట్టకే బొక్కలు పెడుతున్నారని తెలిపారు. వీటి మీద సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగు ప్రసాద్, శ్రీనివాసులు జరుగుమల్లి దయాకర్,. నారుబోయిన లక్ష్మి,. జరుమల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు నూతన తాసిల్దారుగా భాగ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

**నూతన తాసిల్దార్ భాగ్యలక్ష్మికి స్వాగతం పలికిన డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది**

**పూజా కార్యక్రమాలు అనంతరం వీఆర్వో, వీఆర్ఏ, కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసిన డిప్యూటీ తాసిల్దార్**

**ప్రజా సమస్యల పరిష్కారానికి మండల అభివృద్ధికి అందరి సహకారం అవసరం- నూతన తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి**










**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలుకు నూతన తాసిల్దారుగా నియమించబడిన దేవరశెట్టి భాగ్యలక్ష్మి బుధవారం ఉదయం 10 గంటల సమయంలో తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం తాసిల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి కి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా తాసిల్దార్ గా పదోన్నతి కల్పిస్తూ కొమరోలు మండలానికి నియమించారు. ఆ మేరకు ఆమె బుధవారం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకోగా డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం, వీఆర్వోలు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. తాసిల్దార్ చాంబర్లో నూతన తాసిల్దార్ భాగ్యలక్ష్మి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమెను తాసిల్దార్ సీట్లోనికి డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు పుష్పగుచ్చం అందించి ఆహ్వానించగా , భాగ్యలక్ష్మి కొమరోలు నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.ఆ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం, జూనియర్ అసిస్టెంట్లు దేవా నాయక్, రంగనాయకులు, మండల సర్వేయర్ ఆంజనేయులు, వీఆర్వోలు ,వీఆర్ఏలు, కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి, ఎలక్షన్ డేటా ఆపరేటర్ రాజ్యలక్ష్మి తదితరులు శాలువాలు, పూలమాలలతో నూతన తాసిల్దార్ భాగ్యలక్ష్మిని సన్మానించారు. ఆ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, అందుకు కార్యాలయ సిబ్బంది ,వీఆర్వోలు, వీఆర్ఏలు ప్రజాప్రతినిధులు, ప్రజలు, తమ వంతు పూర్తి సహకారం అందించాలని కోరారు. కొమరోలు మండలానికి పొరుగు మండలం గా ఉన్న బెస్తవారిపేట మండలం సింగరిపల్లి గ్రామానికి చెందిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి 2015లో గిద్దలూరులో వీఆర్వోగా కొంతకాలం పనిచేసి, గ్రూప్ 2 పరీక్షలలో విజయం సాధించి డిప్యూటీ తాసిల్దార్ పోస్ట్ కు ఎంపికయ్యారు. ఆ మేరకు ఆమె కొనకనమిట్ల, పొదిలి తాసిల్దార్ కార్యాలయాలలో డిప్యూటీ తాసిల్దార్ గాను ఎఫ్ఎ సీ తాసిల్దార్ గాను విధులు నిర్వహించారు. రెవెన్యూ శాఖపై పూర్తి అవగాహన, అనుభవం ఉన్న భాగ్యలక్ష్మిని కొమరోలుకు తాసిల్దారుగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ కార్యక్రమంలో వీఆర్వో వై ఎల్ వి రమణ రావు, నాయబ్ రసూల్, పాండు, వీరయ్య, మాల కొండయ్య ,ఓబుళపతి, శ్రీనివాసులు, ఆర్ వి రమణ, వెంకటేశ్వర్లు ,రత్న స్వామి, మస్తాన్, ప్రశాంతి ,వీఆర్ఏలు రాజేశ్వరి, పోలమ్మ, హబీబా, మరియ జ్యోతి, పలువురు వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ గొట్టి పాటిలక్ష్మి



**దర్శి, పెన్ పవర్ ఆగస్ట్ 28**

రోడ్డు ప్రమాదంలో గాయాలైన వ్యక్తికి వైద్య సహాయం అందించి తన వైద్య వృత్తిని ప్రదర్శించి శభాష్ అనిపించుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి నుండి పోతవరం వెళ్లే మార్గమధ్యంలో డాక్టర్ లక్ష్మి ఒక శుభకార్యంకి హాజరయ్యేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో ఒక యాక్సిడెంట్ జరిగి చన్నకేశవులు (28) సాయినగర్ వాసి గాయలవడం చూసి చెలించి ఆమె కార్ ఆపి వెంటనే ఫస్ట్ ఎయిడ్ నిర్వహించారు. గాయపడ్డ వ్యక్తినికి ట్రీట్మెంట్ చేసి తర్వాత అదనపు వైద్యం కోసం కొంత ఆర్థిక సహాయం చేసి దర్శి ప్రభుత్వం ఆసుపత్రికి పంపించారు. ఒక డాక్టర్ గా డాక్టర్ లక్ష్మి మానవతావాదంతో దారిలో వెళ్తూ యాక్సిడెంట్ ను చూసి చెలించి బాధితులకు వైద్య సేవలు అందించడం గొప్ప విషయంగా చెప్పవచ్చు.

## బుచ్చిబాబు భౌతిక గాయానికి నివాళులర్పించినడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





**ముండ్లమూరు, పెన్ పవర్ ఆగస్టు 28:**

ఉన్నత చదువులు చదివి అమెరికాలో స్థిరపడి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తూ కుటుంబానికి అండగా ఉండాల్సిన కుమారుడు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం తీరని లోటని డాక్టర్ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో ఇటీవల అమెరికాలో బీచ్ లో మృతి చెందిన దద్దాల కోటేశ్వరరావు కుమారుడు బుచ్చిబాబు అంత్యక్రియలో బుధవారం తెలుగుదేశం పార్టీ దర్శి ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని కుటుంబం సభ్యులను ఓదాచారు. డాక్టర్ లక్ష్మి గారితో పాటు మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు

# విశేష స్పందన ఆనందకరం



**చీరాల, ఆగస్టు28,పెన్ పవర్ :**

భారతీయ జనతా పార్టీ అంటే ప్రజలలో చాలా నమ్మకం పెరిగిందని గతం కన్నా పార్టీలో సభ్యత్వం తీసుకొనుటకు ఎంతోమంది ఆసక్తి కనబరుస్తుండటం ఆనందకరమని, బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్వల వెంకటరమణా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గన గణేష్లు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ బీజేపీ పార్టీ పిలుపు మేరకు సాధారణ సభ్యత్వ నమోదు - 2024 లో భాగంగా చీరాల నియోజకవర్గ భారతీయ జనతా కార్యకర్తలకు, చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో, అవగాహనా కార్యక్రమం జరిగింది.బిజెపి చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్ అధ్యక్షత వహించగా , బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్వల వెంకటరమణా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గన గణేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని,సభ్యత్వ నమోదు గురించి సూచనలు అందజేశారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలని,అందరికీ తెలియజేసి వీలైనంత ఎక్కువ మందిని, సభ్యులుగా చేర్చి, ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ పటిష్టతకు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు.

**ఇంచార్జి ల నియామకం...:** సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చీరాల పట్టణానికి వేముల వెంకటేష్, అవ్వారు హను ప్రసాద్, శంకర్ శెట్టి నాగేశ్వరరావు లను ఇన్చార్జిలుగా నియమించారు. చీరాల రూరల్ ఏరియాలకు గౌరా బత్తుని జయశంకర్, బక్కా మనోహర్ రెడ్డి , నాసిక శివాజీ లను ఇన్చార్జిలుగా నియమించారు. వేటపాలెం మండలం కాకర్ల శ్రీ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాసరావు,మేడికొండ భరణిరావు లను ఇన్చార్జిలుగా నియమించారు.




# 29న చింతలపల్లి ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**హనుమంతరాయుని పల్లెలో కొత్త స్తంభాలు ఏర్పాటు**

**విద్యుత్తు లైన్ ఏర్పాటుకు అవరోధం కలిగిస్తున్న చెట్ల కొమ్మలు తొలగింపు**

**గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం**

**సహకరించాలని వినియోగదారులకు విద్యుత్ శాఖ శ్రీనివాసులు విజ్ఞప్తి**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చింతలపల్లి ఫీడర్లో ఈనెల 29వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.చింతలపల్లి ఫీడర్ లో కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా హనుమంత రాయిని పల్లె గ్రామంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని, అంతేకాక విద్యుత్ లైన్ ఏర్పాటుకు అవరోధం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.ఆ కారణాలవల్ల చింతలపల్లి ఫీడర్లోని చింతలపల్లి, వర్ధన పల్లి, కూరాకువానిపల్లి ,కొత్తపల్లి, ఓబులాపురం ,మలికేపల్లి, హనుమంతరాయునిపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన చెప్పారు .కావున ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని శ్రీనివాసులు తెలిపారు.

## చెమిడిదపాడు అంజనేయస్వామి ఆలయానికి గోవు దానం



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 28**

గుడ్లూరు మండలం చెమిడిదపాడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయానికి కందుకూరుకు చెందిన శికాకొల్లు సుబ్బారావు, గౌరి, సూర్య పవన్ కుమార్ లు బుధవారం ఉదయం గోమాతను దూడ ను సమర్పించారు. నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం కు గోదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని పవన్ కుమార్ తెలిపారు. ఆవును ఆలయం ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావుకు, వర్ధినేని తిరుమలరావుకు సంరక్షణ కోసం అప్పగించారు. గోదానం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు వాసవి సిస్టర్స్, ఇన్నమూరి సుధాకర్, గరటయ్య, ప్రసన్న, గొల్ల పద్మావతి, గాయత్రి, రాధ,మంజుల, సుశీల,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువుకు ఆశీస్సులు ఇచ్చిన కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 28**

కనిగిరి మండలంలో పాలూరివారిపల్లి గ్రామంలో పాలూరి వారి వివాహ వేడుకల్లో బుధవారం కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువు నందినిరెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పాలూరు చిన్న సుబ్బారెడ్డి, బుజ్జి, పెద్ద నాగిరెడ్డి, చిన్న నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, ఏడుకొండలు, శశికుమార్ రెడ్డి, సూర్యకిరణ్ రెడ్డి, కుమారి, సుబ్బారెడ్డి, నాగేందర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు వినియోగంపై రైతులకు శిక్షణా కార్యక్రమం




**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని మునగపాడు,పెద్దారికట్ల రైతు సేవా కేంద్రాలలో భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై బుధవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆత్మ 2024 -2025 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకృతి వ్యవసాయం మరియు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించిన అంశాలపై నిర్వహించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే బాలాజి నాయక్ మాట్లాడుతూ...రైతులకు ఎరువులు,పురుగు మందులు విచక్షణ రహితంగా వాడడం వలన నేల,గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతులకు నికర ఆదాయం తగ్గిపోతుందని తెలియచేశారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఏ.శైలజా మట్టి నమూనా తీసే విధానం,మట్టి పరీక్షా ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునగపాడు, పెద్దారికట్ల విఏఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

## లావాహ్రీ రెడీమేడ్ దుస్తుల దుకాణం ప్రారంభం

**పలమనేరు ఆగస్టు 28, (పెన్ పవర్)**

పలమనేరు పట్టణం కొత్తపేట,బజారు వీధిలో నూతనంగా లావాహ్రీ రెడీమేడ్ దుస్తుల దుకాణాన్ని గంగవరం మండలం సీనియర్ టీడీపీ నాయకులు వెంకటరమణా రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నపిల్లల నుండీ పెద్దపిల్లల వరకూ అందరికీ అవసరమైన అన్నిరకాల దుస్తులు మంచి నాణ్యతతో ఒకే చోట దొరకడం,అలాగే అందరికీ అవసరమైన బెల్టులు,కాస్మొటిక్స్, షూలు కూడా అందుబాటు ధరలతో దొరుకుతుండడం మంచి విషయమని కావున అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఆయన కోరారు.ఇందులో దుకాణం యజమాని హృతిక్ మరియు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

